aglasem.com

FOR AP CLASS 10 PREPARATION

AP SSC Model Paper 2027 Telugu First Language - Model Paper 2

EXAM	YEAR	TYPE	SUBJECT
AP Class 10	2027	Sample Paper	Telugu

BLUE PRINT & MODEL PAPERS OF SSC PUBLIC EXAMINATIONS FOR THE ACADEMIC YEAR 2026-27
BY THE DIRECTOR OF GOVERNMENT EXAMINATIONS (SSC BOARD), A.P.

01 T & 02 T

TELUGU (FIRST LANGUAGE)

తెలుగు (ప్రథమభాష)

మాదిరి ప్రశ్నపత్రము-2 : 2026-27

(Model Question Paper-2026-27)

సమయం : 3 గం. 15 ని॥ **గరిష్ఠ మార్కులు : 100**

విద్యార్థులకు సూచనలు :

1. *ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.*
2. *ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15 ని.లు, జవాబులు రాయడానికి 3 గం॥లు సమయం ఉంటుంది.*
3. *ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.*
4. *సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.*

విభాగము-I

I. అవగాహన **(60 మార్కులు)**

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు గుర్తించండి. **3 × 8 = 24 మా.**

1. కింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి.

పలుచని నీచమానవుఁడు పాటిఁ దలంపక నిష్కరోక్తులం
బలుకుచునుండుఁగాని మతిభాసురుఁడైన గుణ ప్రపూర్ణుఁ డ
ప్పలుకులఁ బల్కఁబోవఁడు నిబద్ధిగ నెట్లన వెల్తికుండ దాఁ
దొలఁకుచు నుండుఁగాని మఱి దొల్కునె నిండుఘటంబు భాస్కరా!

(లేదా)

ఎఱుఁగ నగున్ స్వశక్తి నవనీశుఁడు నాలుగుపాళ్ల మూఁడు. పా
ళ్లెఱుఁగక మోచినట్టిపని కిష్టసుహృత్తతి దెల్పఁనొక్క పా
లెఱుఁగ నగు న్న యాధ్యమతి నిట్లు నిరాగ్రహుఁడైనఁ జేయు నె
త్తఱి విపదుగ్రదండ పరతంత్రుఁడ్రు గాక చిరంబు రాజ్యమున్

2. కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఒక రోజు నేను పిల్లలకు వేసే టీకాల కోసం ఆసుపత్రికి వెళ్ళి వస్తున్నాను. చంకలో జీవని, భుజంపై వేలాడే హ్యాండ్ బ్యాగ్. సిటీ బస్సు నిండుగా ఉంది. ఆ జనం అరుపుల మధ్య "పాపను నాకివ్వమ్మా !" అంటూ జీవనిని అందుకున్నాడు ఒక వృద్ధుడు. నెరిసిన జుట్టూ, కాంతివంతమైన కళ్ళూ, గొంతులో పొంగి పొర్లుతున్న అనురాగంతో జ్ఞానదీపంలా ఉన్నాడాయన. స్టేజి దగ్గర ఆయన నాతోపాటు దిగాడు. 'థాంక్స్' అంటూ పాపను అందుకోబోతుండగా ఇంటిదాకా ఆహ్వానించవా అన్నాడు నవ్వుతూ. 'రండి' అంటూ ఇంటివైపుకి దారితీశాను. సుమారు రెండు గంటలు

aglasem.com For more Question Papers, Sample Papers, Notes & Syllabus visit aglasem.com

01 T & 02 T

ఆ వృద్ధుడు జీవనితో ఆప్యాయంగా గడుపుతూ, నాతో ఇలా అన్నాడు. ఈ క్షణం నువ్వు నాకెంతో సన్నిహితమైన దానివనిపిస్తుంది. ఎందుకంటే నువ్వు అనుభవిస్తున్న ఈ స్థితిని నేను, నా భార్య అనుభవించాము. జీవనిలాంటి పిల్లలకు ఈ ప్రపంచంలో కొదవ లేదు. మీలాంటి తల్లులే అరుదు. మేము కూడా ఇరవై సంవత్సరాల క్రితమే జీవని లాంటి పాపకు జన్మనిచ్చామని, ఆ పాప పేరు 'ప్రమోదిని' అని, ఆమెను ఒక సైనికురాలుగా పెంచామన్నారు.

ప్రశ్నలు :

అ) వృద్ధుడు ఎలా ఉన్నాడు ?

ఆ) ఎవరికి ఈ ప్రపంచంలో కొదవలేదు ?

ఇ) వృద్ధుడు ప్రమోదినిని ఎలా పెంచాడు ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

3. రామాయణం నుండి ఇచ్చిన కింది వాక్యాలు ఏయే కాండములకు చెందినవో వాక్యరూపంలో రాయండి.

అ) లంకను కాల్చాక హనుమంతుడు సముద్రంలో తోకను చల్లార్చుకున్నాడు.

ఆ) దశరథుడు శ్రీరామ పట్టాభిషేక వార్తను తెలపడానికి కైకేయి దగ్గరికి వచ్చాడు.

ఇ) కిష్కింధకు రాజుగా సుగ్రీవుడు, యువరాజుగా అంగదుడు పట్టాభిషిక్తులయ్యారు.

ఈ) 'ముందు నుయ్యి వెనుక గొయ్యి'లా ఉంది మారీచుని స్థితి.

కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. **3 × 4 = 12 మా.**

4. 'జలియన్ వాలాబాగ్' పాఠ్యభాగ కవి జీవిత విశేషాలను తెల్పండి.

5. 'కన్యాశుల్కం' పాఠ్యభాగ నేపథ్యాన్ని వివరించండి.

6. 'విశ్వామిత్రుడు' పాత్ర స్వభావాన్ని రాయండి.

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు గుర్తించండి. **5 × 2 = 10 మా.**

7. **గీత గీసిన పదాలకు సరైన అర్థాలను గుర్తించండి**

అ) ఫ్లూష్టం వచ్చినప్పుడు శరీరం వేడిగా ఉంటుంది.

అ) జ్వరం ఆ) సంతోషం ఇ) బాధ ఈ) కోరిక

ఆ) చక్కని వాక్కే మనిషికి భూషణం.

అ) పరాక్రమం ఆ) నిందించు ఇ) అలంకరణం ఈ) సంతోషం

aglasem.com For more Question Papers, Sample Papers, Notes & Syllabus visit aglasem.com

01 T & 02 T

8. **గీత గీసిన పదాలకు సరైన పర్యాయ పదాలను గుర్తించండి**

అ) విద్య మానువుడ్ని మనీషిగా తీర్చిదిద్దుతుంది.

అ) ఉపన్యాసకుడు, ప్రవక్త ఆ) పండితుడు, మేధావి

ఇ) ఉద్యోగి, శ్రామికుడు ఈ) అజ్ఞాని, మూర్ఖుడు

ఆ) కలను వెన్నుచూపని వాడే మహావీరుడు.

(గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించండి.)

అ) సంఘం, సమూహం ఆ) యుద్ధం, సంగ్రామం

ఇ) మనస్సు, హృదయం ఈ) దయ, కనికరం

9. **గీత గీసిన పదాలకు సూచించిన విధంగా జవాబులను గుర్తించండి**

అ) జాషువా కయిత‌లు పండిత పామరులను ఆకర్షించాయి.

(గీత గీసిన పదానికి సరైన ప్రకృతి పదం గుర్తించండి.)

అ) కూత ఆ) కోత ఇ) కవిత ఈ) జత

ఆ) విద్యార్థులు గురుభక్తిని కలిగి ఉండాలి.

(గీత గీసిన పదానికి సరైన వికృతి పదం గుర్తించండి.)

అ) బాస ఆ) బాన ఇ) బంతి ఈ) బత్తి

10. **గీత గీసిన పదాలకు నానార్థాలు గుర్తించండి**

అ) నిజమైన మిత్రుడు కష్టాలలో తోడుగా ఉంటాడు.

అ) స్నేహితుడు, సూర్యుడు ఆ) శత్రువు, వైరి

ఇ) పెద్దవాడు, పండితుడు ఈ) గురువు, తండ్రి

ఆ) గుణముల చేత ప్రకాశించేవారు సత్పురుషులు.

అ) ప్రేమ, నెమలి ఆ) నీరు, పంచదార

ఇ) ఉపాయం, కారణం ఈ) స్వభావం, వింటినారి

01 T & 02 T

11. **గీత గీసిన పదాలకు వ్యుత్పత్త్యర్థాలను గుర్తించండి.**

అ) ఎవరికైనా జనని మొదటి గురువు.

అ) బంగారము గర్భమందు కలిగినది (భూమి)

ఆ) సంతానమును కనునది (తల్లి)

ఇ) భర్తను సేవించడమే వ్రతముగా కలది (సాధ్వి)

ఈ) దీనిచే అలంకరింపబడుదురు (అద్దం)

ఆ) తగిన మోతాదులో పానీయం తీసుకోవాలి.

అ) చాటు నుండి కూయునది (కోయిల)

ఆ) మరణాన్ని పొందింపనిది (సుధ)

ఇ) పానము చేయదగినది (మంచినీరు)

ఈ) ఉదకమును ధరించునది (మేఘం)

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు గుర్తించండి. **5 × 1 = 5 మా.**

12. మతములన్ని మంచినే బోధిస్తాయి.

(గీత గీసిన పదాన్ని విడదీసి గుర్తించండి.)

అ) మతాలు + అన్ని ఆ) మతములను + అన్ని

ఇ) మతాలను + అన్ని ఈ) మతములు + అన్ని

13. కింది పదాలలో **'లులనలసంధి'** కి చెందిన పదాన్ని గుర్తించండి.

అ) దీపాలు ఆ) మీగడ

ఇ) అత్యంత ఈ) ఏడేళ్ళు

14. అవినీతికి అభ్యంతరం చెప్పాలి.

(గీత గీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి.)

అ) వృద్ధి సంధి ఆ) యణాదేశ సంధి ఇ) సవర్ణదీర్ఘ సంధి ఈ) గుణ సంధి

01 T & 02 T

15. చరిత్రలో కళింగయుద్ధం ఘోరరణంగా మిగిలిపోయింది.

(గీత గీసిన పదానికి విగ్రహవాక్యం గుర్తించండి.)

అ) ఘోరంగా జరిగే రణం ఆ) ఘోరమైన రణం

ఇ) ఘోరము వంటి రణం ఈ) ఘోరము యొక్క రణం

16. పది రోజులు గడిచినా ఎల్లమ్మ రాలేదు.

(గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి.)

అ) రూపక సమాసం ఆ) ద్వంద్వ సమాసం

ఇ) ప్రథమా తత్పురుష ఈ) ద్విగు సమాసం

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. **9 × 1 = 9 మా.**

17. శ్రమములోన బుట్టు సర్వంబు

(ఈ వాక్యానికి సరైన ఆధునిక వచనాన్ని రాయండి.)

18. ఆ చిత్రాన్ని చూసి అందరూ మెచ్చుకున్నారు.

(ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.)

19. అన్నమయ్య వాగ్గేయకారుడు. అన్నమయ్య పదకవితాపితామహుడు.

(ఈ సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా మార్చి రాయండి.)

20. విశ్వనాథం జీవని ఇంటికి వచ్చాడు. విశ్వనాథం జీవనికి సహాయం చేశాడు.

(ఈ సామాన్య వాక్యాలను సంశ్లిష్టవాక్యంగా మార్చి రాయండి.)

21. ఆమె బిడ్డను చదివించింది.

(ఈ వాక్యానికి సరియైన కర్మణి వాక్యాన్ని రాయండి.)

22. కోడి "కొక్కురోకో" అని కూస్తుంది.

(ప్రత్యక్ష వాక్యాన్ని పరోక్ష వాక్యంగా మార్చి రాయండి.)

01 T & 02 T

23. అందరూ బడికి వెళ్ళండి.

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.)

24. సభలో మాట్లాడడానికి భయపడే వాళ్లు పిరికివాళ్ళా?

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.)

25. అనుమత్యర్థక వాక్యానికి ఒక ఉదాహరణ రాయండి.

విభాగము-II

II. సూక్ష్మతత్వం (20 మార్కులు)

కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. **2 × 8 = 16 మా.**

26. "ప్రత్యక్ష దైవాలు" పాఠం సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

(లేదా)

'ప్రకృతి సందేశం' పాఠంలో ఐకమత్యం గురించి ఏవి ఎలా బోధిస్తున్నాయో రాయండి.

27. మంచివక్తగా ఎదగాలంటే ఏం చేయాలో ఉపన్యాసకళ పాఠం ఆధారంగా రాయండి.

(లేదా)

సూక్తిసుధ పాఠం ద్వారా మీరు గ్రహించిన విలువలను మీ సొంతమాటల్లో రాయండి.

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. **2 × 2 = 4 మా.**

28. సమస్యల సాధనకు నారి నారి బిగించింది.

(పై వాక్యంలో గల అలంకారం గుర్తించి, లక్షణం రాయండి.)

29. రౌలటు శాసనంబు సమరంబున గెల్చిన దాని కంకుగా

(గురు, లఘువులు గుర్తించి గణవిభజన చేసి పద్యం పేరు రాయండి.)

01 T & 02 T

విభాగము-III

III. సృజనాత్మకత (20 మార్కులు)

కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. **2 × 8 = 16 మా.**

30. మీ అభిరుచులేమిటి ? మీ చదువును, అభిరుచులను ప్రోత్సహించిన వారి గురించి రాయండి.

(లేదా)

యుద్ధాల వలన వచ్చే నష్టాలను, శాంతి వలన చేకూరే ప్రయోజనాలను పట్టిక రూపంలో రాయండి.

31. శ్రీరాముడు వనవాసానికి వెళ్ళడానికి గల కారణమేమిటి ?

(లేదా)

రామాయణ ప్రాశస్త్యాన్ని గురించి రాయండి.

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. **2 × 2 = 4 మా.**

32. తుఫాను తగ్గుముఖం పట్టడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

(పై వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి.)

33. 'కబంధ హస్తాలు' – **ఈ జాతీయాన్ని ఏ అర్థంలో/సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**